క్లుప్తంగా...

ప్రతి కాలనీలోని సమస్యలను పరిష్కరిస్తా



ఎంజే కాలనీవాసులతో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

మౌలాలి: మౌలాలి డివిజన్‌లోని ప్రతి కాలనీలోని సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. గురువారం మౌలాలి డివిజన్ ఎంజే. కాలనీవాసులతో సమావేశమయ్యారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆరు పథకాలు వివరించి చేయి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సీబీ.సింగ్, ఉత్తమ్‌కుమార్, ఉత్తమ్ ఠాకూర్, సురేష్‌సింగ్, గోపాల్‌సింగ్, చుంకు శ్రీనివాస్, దశరథ్‌రెడ్డి, శివాజీ, రాజేందర్‌రావు, కాంగ్రెస్ నాయకులు జీఎన్‌వీ.సతీష్‌కుమార్, పిట్టల శ్రీనివాస్, వినోద్‌యాదవ్, సందీప్‌గౌడ్, ఆగమయ్య, భాస్కర్, చందు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని కలిసి బీఆర్‌ఎస్ నేతలు



గోపాల్‌రెడ్డిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

హబ్సిగూడ: హబ్సిగూడ డివిజన్ బీఆర్‌ఎస్ నాయకులు గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. హబ్సిగూడ డివిజన్ మాజీ అధ్యక్షుడు, సీనియర్ నాయకులు వనంపల్లి గోపాల్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గరిక సుధాకర్, నందికంటి శివ, శ్రీధర్, నర్సింహ, నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత



జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ 7వ డివిజన్ బీజేఆర్‌నగర్‌లో నివసించే కుంచాల సుబ్బరత్నమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందింది. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ మెట్టు ఆశాకుమారి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం డివిజన్ అధ్యక్షులు మెట్టు వెంకన్న బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో అంబాజీ, భిక్షపతి, మాధవరావు, కాలనీవాసులు పాల్గొన్నారు.

జంగ్ తెలంగాణ 2023

ఎన్నికల వేళ..

ఉపాధి అవకాశాలు..!

కొన్ని వర్గాలకు చేతినిండా పని..

శాసనసభ ఎన్నికల పుణ్యమాని.. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని కొన్ని వర్గాలకు చేతినిండా పని లభిస్తోంది. ఓటర్లకు ఆకట్టుకోవాలంటే పార్టీ శ్రేణులు కూడా నయా పోకడలకు శ్రీకారం చుట్టాల్సి వస్తోంది. విభిన్న తరహాలో ప్రచార సామాగ్రిని సమకూర్చుకోవడం, వెంట ఉండే కార్యకర్తలు, నాయకుల మంచి, చెడ్డలు చూసుకోవాల్సి వస్తోంది. ఇక రాష్ట్ర నాయకుల రాకతో వీటి ఖర్చు మరింత పెరుగుతుందనడంలో సందేహం లేదు. ఈ నేపథ్యంలోనే ఎన్నికల ప్రచారం సమయంలో.. ప్రతిరోజూ వందలాది మందికి ఉపాధి లభిస్తోంది. పైగా నగర శివారుల్లోని మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలో కుటీర, చిన్నతరహా పరిశ్రమలు కూడా ఉండటంతో.. ఎన్నికల ప్రచారానికి ఉపయోగపడే సామాగ్రితో సహా ఇతర అవసరాలకు సంబంధించిన మెటీరియల్ అవసరం ఏర్పడగా, వాటికి గిరాకీ పెరిగింది. దీంతో కొన్ని వర్గాల ఉపాధికి అవకాశాలు పెరిగాయి.

– సాక్షి, మేడ్చల్ జిల్లా



- దర్జీలు జెండాలు, దుస్తుల తయారీ..
- డప్పు కళాకారులకు పెరిగిన ఆదరణ
- టెంట్ హౌజ్‌లు.. అద్దె వాహనాలకు డిమాండ్
- టిఫిన్లు.. భోజనాలు.. వంట వారికి గిరాకీ





చేతినిండా పని..

పండగలకు సర్వసాధారణంగా దర్జీలకు గిరాకీ షరా మమూలే.. అయితే ఎన్నికల వేళ ఈ వర్గాల వారికి చేతినిండా పని లభిస్తోంది. గ్రామం మొదలుకుని మండలం, బస్తీ, పట్టణం జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకుల వరకు ఖద్దరు బట్టలు వేసుకోవడం ఇప్పటి రాజకీయాలకు పరిపాటిగా మారింది. ఓటర్లను ఆకర్షించడానికి.. పెద్ద నాయకుల దృష్టిలో పడటానికి దుస్తుల అమరిక తప్పనిసరి. అలాగే, కొన్ని పార్టీలు జెండాలతో సహా పార్టీ రంగులతో కూడిన కోడ్ డ్రెస్సులు కుట్టించుకుంటున్నారు. ఈ క్రమంలోనే దర్జీలు గిరాకీ పెరిగింది.

డప్పు, ఇతర కళాకారులకు ఆదరణ

శివారుల్లోని జవహర్‌నగర్, మేడ్చల్, శామీర్‌పేట, ఘట్‌కేసర్, కీసరతో సహా పలు ప్రాంతాలు, గ్రామాలు, బస్తీల్లో నివసిస్తున్న డప్పు కళాకారులతో సహా ఇతర కళాకారులకు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదరణ లభిస్తోంది. డప్పు చప్పుళ్లతో అభ్యర్థులు, నాయకులు ప్రదర్శన, బహిరంగ సభలు సమావేశాలు ఏర్పాటు చేయాల్సి ఉంటోంది. ముఖ్య నాయకుల రాక సందర్భంగా డప్పు చప్పుళ్ల నృత్యాలు సర్వసాధారణంగా మారాయి.

టెంట్ హౌజ్, కుర్చీలకు..

ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు సభలో మాట్లాడేందుకు హాజరు కావాల్సిన వారికి నీడ ఏర్పాటుతో పాటు కుర్చీలు వేయాల్సి ఉంటుంది. దీంతో టెంట్ హౌజ్ వారికి గిరాకీ పెరగనుందనే చెప్పవచ్చు. టెంట్లు, కుర్చీలను బట్టి ధర ఉంటుంది.

అద్దె వాహనాలకు డిమాండ్..

ఎన్నికల నిర్వహణ యంత్రాంగం, పర్యవేక్షణ అధికారులు, సిబ్బందితో సహా.. ఎన్నికల బరిలో దిగిన అభ్యర్థులతోపాటు నాయకులు, కార్యకర్తలను పోలింగ్ కేంద్రాలు, గ్రామాలు, బస్తీలు, పట్టణాలకు తీసుకెళ్లడానికి పదుల సంఖ్యలో వాహనాలు అవసరం. సొంత వాహనం అభ్యర్థికి అవసరమైతే, మిగతా వారికి అద్దె వాహనాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రచార రథంతో పాటు బహిరంగ సభలకు జనాన్ని తరలించడానికి కూడా వాహనాలు అవసరం అవుతుండటంతో ప్రైవేటు వాహన యజమానులకు గిరాకీ పెరిగింది.

టిఫిన్లు, భోజనాలు..

నగరంతో సహా శివారు జిల్లాల్లోని పలు ప్రాంతాలు, బస్తీలు, గ్రామాల్లో సభలు, సమావేశాలు, ప్రచారానికి వెళ్లే ముందు నాయకులు, కార్యకర్తలకు ఉదయం టిఫిన్లు తప్పనిసరి. మధ్యాహ్నం భోజనం ఏర్పాటుతో హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, క్యాటరింగ్ వర్గాలకు గిరాకీ పెరిగిందనే చెప్పవచ్చు. హోటల్ యజమానులు, కేటరింగ్ వర్గాలు ఆర్డర్ కోరిన ప్రాంతానికి టిఫిన్లు, భోజనాలు వండి తీసుకెళ్తున్న ఘటనలు కనిపిస్తున్నాయి.

వంట మనుషులకు పెరిగిన గిరాకీ..

పార్టీల కార్యకర్తలను తమ పార్టీలో చేర్చుకునే ఘటనలు ప్రధాన పార్టీలో నిత్యం చోటు చేసుకుంటున్నాయి. దీనికి తోడు ప్రచారానికి వచ్చిన కార్యకర్తలకు భోజనాలు ఏర్పాటు చేయించాల్సి ఉంటుంది. కొందరు సమావేశాల పేరుతో హాజరైన వారికి చికెన్, మటన్ బిర్యానీ ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా వంట మనుషులను నెలవారీగా మాట్లాడుకుని భోజన వసతి ఏర్పాటు చేస్తున్నారు. నగర శివారు మేడ్చల్–మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లో వందల సంఖ్యలో వంట మనుషులకు ఉపాధి లభిస్తోంది.

పెట్రోలు బంకుల్లో క్యూ..

అభ్యర్థి ఆయన మద్దతుదారులు పదుల సంఖ్యలో కార్లు, సుమోలు వినియోగిస్తుంటారు. ద్విచక్ర వాహనాల ర్యాలీల సందర్భంలోనైతే పెట్రోలు బంకుల్లో క్యూ కట్టాల్సిందే. ద్విచక్ర వాహనంపై ప్రచారానికి వెళ్లే నాయకులు, కార్యకర్తలకు తమ వాహనాల్లో పెట్రో లు, డీజిల్ పోయించాల్సి ఉంటుంది. పెట్రో లు, డీజిల్ అమ్మకాలు కూడా పెరిగాయి.

పూలకూ గిరాకీ..

ఎన్నికల ప్రచారానికి వచ్చే అభ్యర్థికి, ద్వితీయ శ్రేణి నాయకులకు పూల దండలు వేయడానికి నాయకులు, కార్యకర్తలు పోటీ పడుతుంటారు. ప్రచారంలో అభ్యర్థులపై పూల వర్షం కురిపిస్తున్నారు. దీంతో పూల వ్యాపారులకు గిరాకీ పెరిగింది.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి



గడప గడప కార్యక్రమంలో వజ్రేష్‌యాదవ్

బోడుప్పల్: కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో గురువారం 19వ డివిజన్‌లో నిర్వహించిన గడప గడప కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడప కార్యక్రమంలో ప్రజల నుంచి స్పందన వస్తోందని, కార్యకర్తలు, నాయకులు కష్టపడి పని చేసి పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్‌గౌడ్, కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్‌కుమార్, 19వ డివిజన్ అధ్యక్షులు బొమ్మక్ శ్రీనివాస్, నేతలు బొమ్మక్ రమేష్, హరినాథ్‌రెడ్డి, రాపోలు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

19వ డివిజన్ పరిధిలోని ఈస్ట్ బృందావన్ కాలనీకి చెందిన పలువురు నాయకులు గడప గడప కార్యక్రమంలో అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి, డివిజన్ అధ్యక్షులు బొమ్మక్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అనిల్‌కుమార్, సత్యనారాయణ, హనుమంతరావు, శ్రీనివాసులు, భగవాన్‌రెడ్డి, విజయ కుమార్, సంతోష్‌గుప్తా చేరారు. అలాగే వెస్ట్ హనుమాన్‌నగర్‌కు చెందిన దామోదర్‌రెడ్డి యాదగిరిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, దానగల్ల ఎల్లం, బాదం రవి, బాల నర్సయ్య, అబ్రహం, గాలయ్య, ప్రసాద్, చెక్కినాల శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి, అరవిందరెడ్డి చేరారు.

పార్టీల మేనిఫెస్టోల్లో పిల్లల సంక్షేమానికి హామీలేవి?

బాలల హక్కుల సంఘం అధ్యక్షురాలు అనురాధరావు



రామంతాపూర్: రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రధాన పార్టీలు ప్రకటించిన తమ ఎన్నికల మేనిఫెస్టోలను విడుదల చేశాయి. అన్ని పార్టీలు అన్ని వర్గాలకు అన్ని రకాల హామీలను చేర్చారు. కానీ పిల్లల హక్కులు, వారి సంక్షేమానికి పార్టీ ఏమి చేస్తుందని మేనిఫెస్టోలో చేర్చడం మరిచిపోయాయని గురువారం విడుదల చేసిన ప్రకటనలో బాలల హక్కుల సంఘం అధ్యక్షురాలు అనురాధ రావు పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఓటర్లుగా మారే పిల్లల సంక్షేమం వారి హక్కుల పరిరక్షణకు చేపట్టాల్సిన వాటిని మేనిఫెస్టోలో చేర్చకపోవడం బాధాకరమన్నారు. ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు, విద్యార్థులను వేధిస్తే తీసుకోవాల్సిన చర్యల గురించి కూడా పార్టీల మేనిఫెస్టోలో చేర్చాలని ఆమె డిమాండ్ చేశారు.

ఉప్పల్ కురుమానగర్‌లో జోరుగా కాంగ్రెస్ ప్రచారం



ఉప్పల్ కురుమానగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ రజిత తదితరులు

ఉప్పల్: ఉప్పల్ కురుమానగర్, లక్ష్మీనరసింహ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం గడప గడపకు పాదయాత్ర నిర్వహించారు. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుముల పరమేశ్వర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోరంపేట కృష్ణ, ఈగ అంజయ్య, బుసం రఘునాథ్‌రెడ్డి, తుమ్మల దేవిరెడ్డి, సల్ల ప్రభాకర్‌రెడ్డి, పాలడుగు లక్ష్మణ్, అలుగుల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

- మైనంపల్లిపై విమర్శలు చేస్తే ఊరుకోం..
- 135 డివిజన్ కాంగ్రెస్ నాయకులు

రాజకీయ భిక్ష పెట్టిన వ్యక్తిపై ఆరోపణలు తగదు



మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు

అల్వాల్: రాజకీయ భిక్ష పెట్టిన వ్యక్తిపైనే ఆరోపణలు చేయడం తగదని 135 డివిజన్ కాంగ్రెస్ నాయకులు స్థానిక కార్పొరేటర్‌కు హితవు పలికారు. మైనంపల్లి హన్మంతరావుపై విమర్శలు చేస్తే సహించబోమంటూ హెచ్చరించారు. గురువారం వెంకటాపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ స్థానికులను విడిచి ఇతరులకు బీఆర్‌ఎస్ టికెట్ ఇస్తే ఎట్లా సపోర్ట్ చేస్తున్నారంటూ బీఆర్‌ఎస్ నాయకులను ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటి నుంచి మైనంపల్లిపై ఎంటువంటి ఆరోపణలు చేసినా ఊరుకునేది లేదంటూ హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అశోక్‌రెడ్డి, బీఎం.రమేష్, బాలకృష్ణారెడ్డి, రఘునాథ్, మల్లెల శివ, కృష్ణగౌడ్, సంజీవ్‌కుమార్, సాయికుమార్, గాయిత్రి, భబిత, కవిత, జ్యోతి, శకుంతల నాయుడు, రమాదేవి, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ బ్రహ్మోత్సవాలు



గౌతంనగర్: వాణీనగర్‌లోని విజయ వినాయక ఆలయ 47 బ్రహ్మోత్సవాలు బుధవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి గణపతి పూజ, పుణ్యాహవచనం, గణపతి హవనం, స్వామివారికి విశేష ద్రవ్యాలతో అభిషేకం అనంతరం పూర్ణాహుతి, మంగళహారతి నిర్వహించారు.

మైనంపల్లి గెలుపునకు సమష్టిగా కృషి



జ్యోతినగర్ కమ్యూనిటీ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

గౌతంనగర్: మల్కాజిగిరిలో మైనంపల్లి హన్మంతరావు గెలుపునకు అందరం సమష్టిగా కృషి చేస్తామని మల్కాజిగిరి సర్కిల్ బీ–బ్లాక్ అధ్యక్షుడు తుమట్ల వెంకటేష్ యాదవ్ అన్నారు. గురువారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని జ్యోతినగర్ కమ్యూనిటీ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ మైనంపల్లి హన్మంతరావు గెలుపు కోసం రానున్న రోజుల్లో గౌతంనగర్ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గౌతంనగర్ డివిజన్‌లో మైనంపల్లి హన్మంతరావుకు భారీ మెజార్టీ ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు.

పోరాటం అంటే ఏంటో చూపిస్తా..

- రేవంత్‌రెడ్డి బాధిత సంఘం ఏర్పాటు చేస్తా..
- విద్యార్థి దశ నుంచి కాంగ్రెస్‌కు సేవ చేశా.
- రేవంత్‌రెడ్డి వచ్చి తనను పక్కన పెట్టాడు..
- రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా బీఆర్‌ఎస్‌లోకి..
- సీఎం కేసీఆర్ సమక్షంలో చేరుతున్నా..
- సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి



మాట్లాడుతున్న సోమశేఖర్‌రెడ్డి, చిత్రంలో కార్పొరేటర్ శిరీషరెడ్డి

కాప్రా: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఉప్పల్ నియోజకవర్గం బీ–బ్లాక్ అధ్యక్షుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారు. ఉప్పల్ టిక్కెట్ ఆశించి భంగపడ్డ ఆయన కాంగ్రెస్‌ను వీడాలని నిర్ణయించుకున్నారు. తనను నమ్మించి మోసం చేసిన రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా పోరాడేందుకు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. ఇవాళ మధ్యాహ్నం కుషాయిగూడ నుంచి భారీ ర్యాలీగా తెలంగాణ భవన్‌కు బయలుదేరి అక్కడ సీఎం కేసీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకోనున్నారు. గురువారం కాప్రా ప్రెస్ క్లబ్‌లో ఆయన సతీమణి ఏఎస్‌రావునగర్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషరెడ్డితో కలిసి ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిపై విమర్శలు గుప్పించారు. రేవంత్‌రెడ్డి తనను తడి బట్టతో గొంతు కోసే విధంగా మోసం చేసినట్లు ఆరోపించారు. విద్యార్థి దశ నుంచి కాంగ్రెస్‌లో పార్టీ కోసం సేవ చేస్తూ కష్టపడిన తనను ఇవాళ రేవంత్‌రెడ్డి వచ్చి పక్కన పెట్టాడని మండిపడ్డారు. ఉప్పల్ నియోజకవర్గంలో సర్వేలన్నీ తనకే అనుకూలంగా ఉన్నా.. తనను కాదని సర్వేల్లో మూడవ స్థానంలో ఉన్న పరమేశ్వర్‌రెడ్డికి టిక్కెట్ కేటాయించారని తెలిపారు. ఢిల్లీ పెద్దలు తనకే టిక్కెట్ ఇవ్వాలని చెప్పినా, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, భట్టి విక్రమార్క కూడా టిక్కెట్ ఇవ్వాలని ప్రతిపాదించినా వాటిని రేవంత్‌రెడ్డి పక్కన పెట్టారని, తన పార్లమెంట్ నియోజకవర్గంలో తాను చెప్పిన వ్యక్తికే టిక్కెట్ ఇవ్వాలని, ఇందులో ఎవరి జోక్యం అనవసరమని చెప్పి గెలవని వ్యక్తికి టిక్కెట్ కేటాయించారని చెప్పారు. తాను కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకం కాదని, కాంగ్రెస్‌ను విభేదించడం లేదని, రేవంత్‌రెడ్డి ఒంటెద్దు పోకడలు, ఆధిపత్య అజమాయిషీని మాత్రమే వ్యతిరేకిస్తున్నారు. రేవంత్‌రెడ్డి ఆలోచన, అడుగులు ఎటు వైపు ఉన్నాయనేది అందరికీ తెలుసని, ఇది కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించాలన్నారు.

సెలక్షన్.. కలెక్షన్.. ఎలక్షన్..

సెలక్షన్, కలెక్షన్, ఎలక్షన్ అనేది రేవంత్‌రెడ్డి సూత్రమన్నారు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి. అభ్యర్థులను ఎంపిక చేసుకొని వారి వద్ద కలెక్షన్ వసూలు చేసి ఎన్నికలకు వెళ్లాలని అనుకుంటున్నారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డికి పార్టీలతో సంబంధం లేదని, అన్ని పార్టీలు తిరిగి వచ్చారని, డబ్బు, పదవుల కోసమే పనిచేస్తారని ఆరోపించారు. కొడంగల్ ప్రజలు తిరస్కరిస్తే మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడిగా తనను తెచ్చుకొని గెలిపించామని, ఆయన చుట్టూ తిరిగి ఆస్తి, సమయం, వయస్సు కూడా ఖర్చు చేశామని వాపోయారు. రేవంత్‌రెడ్డి నిజస్వరూపం తెలుసుకునే కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నానని, రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా బీఆర్‌ఎస్‌లో ఉంటూ తానేంటో చూపిస్తానన్నారు. ఇక రాబోయే రోజుల్లో పోరాటం అంటే ఏంటో చూపిస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీలో తనకు ఇంతకాలం సహకరించిన కార్యకర్తలు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

మల్కాజిగిరి నుంచి ఎంపీగా రాబోతున్నా..

మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిగా తాను ప్రజాక్షేత్రంలోకి రాబోతున్నట్లు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్సీ పదవుల కోసమో.. ఎంపీ పదవుల కోసమో తాను బీఆర్‌ఎస్‌లో చేరడం లేదన్నారు. ఇక్కడే తన చిత్తశుద్ధి, సేవలు బీఆర్‌ఎస్‌కు అందిస్తూ బీఆర్‌ఎస్ తరఫున రేవంత్‌రెడ్డిపై పోరాటం కొనసాగిస్తానన్నారు.

ఆర్‌బీఎస్ బాధిత సంఘం ఏర్పాటు

కాంగ్రెస్ పార్టీలో నమ్ముకున్న వ్యక్తులకు మోసం చేస్తున్న రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా రేవంత్ బాధిత సంఘం ఆర్‌బీఎస్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో రాష్ట్రంలో రేవంత్ బాధితులందరినీ కలుపుకొని పోతానన్నారు. రాబోయే రోజుల్లో రేవంత్ బాధిత సంఘం అంతా కొడంగల్‌లో ప్రచారం చేస్తామని చెప్పారు.

మర్రి రాజశేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



పత్రాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి

అల్వాల్: మర్రి రాజశేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం అల్వాల్ డివిజన్‌లోని రాజీవ్ వీకర్ సెక్షన్‌లో గడప గడపకు తిరుగుతూ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పత్రాలను పంపిణీ చేశారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన తెలంగాణ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సత్యనారాయణ, శ్రీనివాస్, అఫ్జల్, ప్రేమ్‌కుమార్, సుభాష్, నిర్మలరెడ్డి, వీణ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో ఉంటా..

– కాంగ్రెస్ అభ్యర్థి ఎంపీఆర్



ఎంపీఆర్‌ను కలిసిన కాలనీవాసులు

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని అరవింద్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు గురువారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డిని కలిసి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత అన్ని డివిజన్లలో క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే విధంగా అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, సుర్వి మురళీగౌడ్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు సత్యనారాయణ, ఎడ్వర్డ్ సాయిలు, సోమ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సాయిజెన్‌శేఖర్

సమన్వయంతో పనిచేయాలి

మల్లాపూర్: నాచారం డివిజన్‌కు చెందిన 48 బూత్ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని గ్రేటర్ బీఆర్‌ఎస్ నేత సాయిజెన్ శేఖర్ సూచించారు. నాచారం పార్టీ కార్యాలయంలో బూత్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బూత్‌లో 12 నుంచి 15 మందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. బండారి లక్ష్మారెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మేకల ముత్యంరెడ్డి, మేడల మల్లికార్జున్‌గౌడ్, అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి

– ఉప్పల్ ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఉప్పల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యరి బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్: ఉప్పల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలుపించుకుందామని ఉప్పల్ ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మల్లాపూర్ వీఎస్‌ఆర్ గార్డెన్‌లో ఉప్పల్ నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో రావుల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మ్యానిఫెస్టోతో పాటు ప్రభుత్వం పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా మేనిఫెస్టోను స్పష్టంగా వివరిస్తూ, కాంగ్రెస్, బీజేపీల ఫేక్ హామీలు, విష ప్రచారాలను తిప్పికొట్టాలని కార్యకర్తలకు సూచించారు. మళ్లీ రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌దే అధికారమన్నారు.

అభివృద్ధిలో అగ్రభాగం

కేసీఆర్ నాయకత్వంలో దేశంలోనే తెలంగాణ అభివృద్ధిలో అగ్రభాగంలో నిలిచిందని బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. తనకు టికెట్ వచ్చిన తర్వాత ఉప్పల్ నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నం అయిన 100 పడకల ఆస్పత్రిని మంజూరు చేయించానన్నారు. విద్యార్థుల భవిష్యత్ కోసం జూనియర్, డిగ్రీ కళాశాలలను తీసుకొస్తానని భరోసా ఇచ్చారు. బీఆర్‌ఎస్ నేతలు రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి శాంతి సాయిజెన్‌శేఖర్, ప్రభుదాస్, బన్నాల గీతా ప్రవీణ్, బొంతు శ్రీదేవీ, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.